525) రీతిగౌళ

ప॥ చాలునమ్మ యికనేమి సంగతి గాదు। యేలిన వాడిదె వచ్చి యింటనున్న మీదను॥

చ॥ పంతపు నీ మాటలకు పని లేదు ఆతనితో। చింత దీర కడు వలచిన మీద।
కొంత గొంత కన్నులనే కోపగించ బనిలేదు। ఇంతేసి చనవు నీవిచ్చి నందు మీదను॥

చ॥ కన్నుల దప్పక చూచి కాతాళించ బనిలేదు। అన్నిటా నాతనికి లోనైన మీద।
సన్నల జంకించాతని సాధించ బనిలేదు। యిన్నేసి నోములు నోమి ఇయ్య కొన్నమీదను॥

చ॥ వుడుకు నిట్టూరుపుల నుస్సురన బనిలేదు। బడి బడి నాతనితో బై కొన్న మీద।
యెడయక శ్రీవేంకటేశుడితడే కూడె। జడియగ బనిలేదు సతమైన మీదను॥